

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 4 జూన్ 2026 పేజీలు : 8


# పర్యావరణ పరిరక్షణకు సైకి లింగ్ ఎంతో దోహదం



పర్యావరణ పరి రక్షణ కు సైకి లింగ్ ఎంతో దోహద పడు తుందని ఆదిలాబాద్ అదన పు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీ రావు పాటిల్ అన్నారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక' పర్యావరణ వారోత్సవాల ల్లో భాగంగా ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "శూన్య ఇంధనం – గరిష్ట ఆరోగ్యం" అనే నినాదంతో స్థానిక ఇందిరా ప్రి యదర్శిని స్టేడియంలో భారీ సైకిల్ ర్యాలీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జి ల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి



కేంద్ర ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇం టెన్సివ్ రివిజన్ – సర్) ప్రక్రియ ను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తిం పు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం రూపొందిం చిన ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం ఓటర్ల వివరాల మ్యాపింగ్ అ త్యంత కీలకమని, ఓటర్ల జా బితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ను పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

SINGARENI
COLLIERIES COMPANY
LIMITED

# 113 మంది మైనింగ్ అధికారుల భారీ బదిలీలు




సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లో మైనింగ్ విభాగానికి చెందిన 113 మంది అధికారులు, మేనేజర్లు, అదనపు మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్లు, అండర్ మేనేజర్లు, మైనింగ్ ఇంజినీర్లు, మేనేజ్‌మెంట్ ట్రైనీలకు భారీ స్థాయిలో బదిలీలు, పోస్టింగ్‌లు కల్పిస్తూ సంస్థ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెల్ విడుదల చేసిన కార్యాలయ ఉత్తర్వుల ప్రకారం ఈ బదిలీలు తక్షణ మే అమల్లోకి వచ్చాయి. సంస్థ అవసరాలు, పరిపాలనా సౌలభ్యం, గనుల ఉత్పత్తి లక్ష్యాల సాధన, వివిధ ఏరియాల్లో అనుభవజ్ఞులైన అధికారుల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది. రామగుండం, భూపాలపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి, కొత్తగూడెం, యెల్లందు, తదితర ఏరియా ల మధ్య అధికారులు పెద్ద ఎత్తున పరస్పరం బదిలీ అయ్యారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**ఎన్నికల హామీలు అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్‌కు హెచ్ఎంఎస్ వినతిపత్రం**



**మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి):**ఆటో డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) అనుబంధ హెచ్ఎంఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సహాయం, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఇంటి స్థలాల కేటాయింపు, ఆటో నగర్‌ల నిర్మాణం తదితర హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు వాటి అమలులో పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు పథకం అమలుతో ఆటోలకు గిరాకీ తగ్గి డ్రైవర్ల ఆదాయం తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు. మరోవైపు పెరుగుతున్న ఇంధన ధరలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, బ్యాంకు రుణాల భారం ఆటో కార్మికులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు వార్షికంగా రూ. 12 వేల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ప్రత్యేక ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఇంటి స్థలాల కేటాయింపు, ఆటో నగర్‌ల నిర్మాణం, గుర్తింపు కార్డుల జారీ, ప్రమాద మరియు ఆరోగ్య బీమా సౌకర్యాలు, ఆటో కార్మికుల పిల్లలకు విద్యా సహాయం, ఆటో స్టాండ్ల వద్ద మౌలిక వసతుల కల్పన, వృద్ధాప్య పింఛన్, తక్కువ వడ్డీ రుణాలు తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేసినట్లు తెలిపారు. జిల్లాలో వేలాది మంది ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలు ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నందున ప్రభుత్వం వారి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి తగరం శ్రీనివాస్, హెచ్ఎంఎస్ జిల్లా నాయకులు కర్ణకంటి రవీందర్, సీనియర్ ఆటో యూనియన్ నాయకులు కలవాల అంజన్న, పల్లపు శ్రీనివాస్, చల్లా సురేష్, అనంతుల మహేష్, రాజుగారి మహేష్, తాజ్‌బాబా, సంతు, స్టాలిన్, మహేందర్, సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హక్కుల కోసం కార్మికులు ఏకం కావాలి

## కార్మికులతో మమేకమైన టీబీజీకేఎస్ కన్వీనర్ కెంగర్ల మల్లయ్య



**మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా కార్మికులందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సమాఖ్య (టీబీజీకేఎస్) కన్వీనర్ కెంగర్ల మల్లయ్య పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ చేపట్టిన "బాయ్ బాట" కార్యక్రమంలో భాగంగా ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేటీకే ఓసీ–2 గనిని, ఏరియా వర్క్‌షాప్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు ఆయనను ఆప్యాయంగా స్వాగతించి, తమ సమస్యలు, ఆందోళనలను వివరించారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం మళ్లీ ముందుండి పోరాటం చేయాలని ఆయనను కోరారు. అనంతరం టీబీజీకేఎస్ నాయకులు ఏరియా స్టోర్‌ను సందర్శించి అక్కడి కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. కార్మికులను ఉద్దేశించి కెంగర్ల మల్లయ్య మాట్లాడుతూ, కేటీకే ఓసీ–2 సందర్శనలో కార్మికుల్లో తీవ్ర నిరాశ, నిస్పృహలు కనిపించాయని అన్నారు. ముఖ్యంగా భవిష్యత్తులో మెడికల్ బోర్డు కొనసాగుతుందా లేదా అనే అనిశ్చితి ప్రతి కార్మికుడిలో ఆందోళన కలిగిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను సహించబోమని హెచ్చరించారు. హక్కుల సాధన కోసం కార్మికలోకం మొత్తం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు కొమిర లక్ష్మణ్, మంద సంపత్, ముస్కె లక్ష్మణ్, వనం అనిల్, జరుపుల కిషన్, పెరటి రాకేష్ రెడ్డి, పైండ్ల మహేందర్, దొడ్ల సతీష్, కొట్టె కిరణ్‌తో పాటు భారీ సంఖ్యలో సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చితే భారీ జరిమానా. ఏ డి ఏ కృష్ణ




**జన్నారం,జూన్3(ప్రజాజ్యోతి)**వరి కొయ్యలను(పంట వ్యర్థాలు)ఇతర పంట అవశేషాలను కాల్చితే భారీ జరిమానాలు విధించబడునని మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ హెచ్చరించారు. బుధవారం రోజున మండలంలోని చింతగూడ రైతు వేదికలో వరి కొయ్యలను కాల్చడం ద్వారా కలిగే దుష్ప్రభావాలపై ఏడిఏ కృష్ణ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను(పంట వ్యర్థాలు) మరియు ఇతర పంట అవశేషాలను కాల్చడం ద్వార నేలలో పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయని, అలాగే సేంద్రియ కర్బన శాతం నష్టపోయి నేల గట్టిగా మారి తద్వారా పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతదని తెలియజేశారు. పంట పొలాల్లో మంటలు పెట్టడం ద్వారా నేల కాలుష్యం మరియు వాతావరణ కాలుష్యము జరుగుతుందని అన్నారు. కావున పంట పొలాల్లో మంటలు పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకొని 10 వేల నుండి 25 వేల వరకు భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. ఎక్కడైనా మంటలు కనిపిస్తే వెంటనే అధికారులకు మరియు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, చింతగూడ ఏ ఈ ఓ లవన్ కృష్ణ రైతులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలి.



**జన్నారం,జూన్ 3(ప్రజాజ్యోతి)** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని ఎంఈఓ విజయకుమార్, పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ కోరారు.బుధవారం పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలల్లో నిర్వహించిన "బడిబాట" కార్యక్రమ సందర్భంగా మండల విద్యాధికారి విజయ కుమార్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం కల్పిస్తున్న ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సౌకర్యాలను కల్పిస్తుందని వివరించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మొలకల గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డు మెంబర్ ముద్రకోల హారిక రవి తన పిల్లల్ని ఎంపీపీ ఎస్ అక్కపల్లి గూడ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, శెట్టి రాజశేఖర్, ఉప సర్పంచ్ అప్పాల జలపతి, వార్డు మెంబర్లు పిల్లి మల్లయ్య, మోసిన్ ఖాన్, మద్రిపల్లి అంజయ్య, అంగన్వాడీ టీచర్లు,పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫైర్

**తెలంగాణపై ప్రేమ ఇప్పుడు గుర్తొచ్చిందా?**

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణకు న్యాయం చేస్తామని, రాష్ట్ర హక్కుల కోసం పోరాడతామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ప్రజలు ప్రాణత్యాగాలు చేసిన సమయంలో, రాష్ట్రాన్ని అవమానించే వ్యాఖ్యలు వచ్చినప్పుడు పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణను అవమానించిన శక్తులతోనే రాజకీయ పొత్తులు పెట్టుకుని, రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించిన వారితో కలిసి నడుస్తూ ఇప్పుడు తెలంగాణపై ప్రేమ చూపించడం ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాటకమని విమర్శించారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చిన సందర్భంలో పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. తెలంగాణ యువత ఆత్మగౌరవం దెబ్బతిన్న ప్రతిసారి మౌనం పాటించిన వ్యక్తి ఇప్పుడు తెలంగాణకు రక్షకుడిలా మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ కోసం నిరంతరం పోరాడింది కాంగ్రెస్ పార్టీయేనని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. రాష్ట్ర హక్కులు, ప్రజల ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజీ పడలేదని, తెలంగాణ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల భావోద్వేగాలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్న వారిని ప్రజలు నమ్మబోరని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన జయరాణి విద్యార్థిని



జన్నారం,జూన్3(ప్రజాజ్యోతి)
జన్నారం మండల కేంద్రంలోని జయరాన్ని హై స్కూల్ కు చెందిన కండ్లే హర్షిత అనే విద్యార్థిని ట్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపా ల్ శ్రీరాముల మధు తెలిపారు. ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన కండ్లే హర్షితను ప్రిన్సిపాల్ మధు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మధు మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాల్లో తీర్చిదిద్దడానికి మా పాఠశాల కృషి చేస్తుందని అన్నారు.

## మెడికల్ ఫిట్ డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగ ఉత్తర్వులు జారీ చేయాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య**

**శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ధర్నా**



మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి): మెడికల్ ఫిట్ డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగ ఉత్తర్వులు జారీ చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు . సింగరేణిలో మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు తక్షణమే ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట భారీగా ధర్నాను నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జనరల్ మేనేజర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, మెడికల్ ఫిట్‌గా అర్హత సాధించిన డిపెండెంట్లు దాదాపు ఏడాది కాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ యాజమాన్యం ఇప్పటికీ నియామక ఉత్తర్వులు జారీ చేయకపోవడం బాధాకరమన్నారు. రాజకీయ జోక్యం కారణంగానే ఈ ప్రక్రియ ఆలస్యమవుతోందని ఆరోపించారు. ప్రస్తుతం 400 మందికి పైగా మెడికల్ ఫిట్ డిపెండెంట్ల పోస్టింగ్‌లు పెండింగ్‌లో ఉండడం యాజమాన్య వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉద్యోగాలు ఆలస్యం కావడంతో డిపెండెంట్లు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేసి న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా, ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్‌రావు, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, నాయకులు నాగభూషణం, అఫ్రోజ్ ఖాన్, గునిగంటి నర్సింగరావు, నాగేశ్వరరావు, రమేష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో డిపెండెంట్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు, యూరియా సరఫరాలో తెలంగాణకు అన్యాయం

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి):తెలంగాణ రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆరోపించారు. రాష్ట్రంలో సాగు, ధాన్యం కొనుగోలు, ఎరువుల సరఫరా వంటి కీలక అంశాల్లో కేంద్రం వివక్ష చూపుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా ఎం. పి. మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ భారీ అవినీతి, కమిషన్ల ప్రాజెక్టుగా మారిందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి కే. తారక రామారావు నాయకత్వంలో గత పదేళ్లుగా యువత భవిష్యత్తుతో ఆటలాడారని విమర్శించారు. ఈ ఏడాది తెలంగాణలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి జరిగినప్పటికీ, అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదని ఆయన అన్నారు. ఎఫ్‌సీఐ కోటా లేదనే సాకుతో తెలంగాణ రైతులను మోసం చేస్తోందని ఆరోపించారు. యూరియా సరఫరా విషయంలోనూ కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణకు తక్షణమే అదనపు యూరియా కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు. అలాగే రామగుండం ఫర్టిలైజర్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడం లేదని, ప్రస్తుతం కేవలం 70 శాతం ఉత్పత్తి మాత్రమే జరుగుతోందని తెలిపారు. ఈ అంశంపై పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసినా స్పందన లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించిన గడ్డం వంశీకృష్ణ, రైతుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మంచిర్యాల జిల్లాలో బీజేపీ మండల ఇంచార్జిల నియామకం

**పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**




మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా పరిధిలోని అన్ని మండలాలు, పట్టణ ప్రాంతాలకు కొత్త మండల ఇంచార్జిలను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు. జిల్లాలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, సభ్యత్వ విస్తరణ కార్యక్రమాలను వేగవంతం చేయడం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలను సమర్థవంతంగా నిర్వహించడం లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు . కొత్తగా నియమితులైన మండల ఇంచార్జిలు తమ తమ ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గ్రామ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని, బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ మండలాలకు డేగ బాపు (దండేపల్లి), పబ్బతియేని కమలాకర్ రావు (లక్సెట్టిపేట టౌన్), తమ్మిడి శ్రీనివాస్ (లక్సెట్టిపేట రూరల్), గుండా ప్రభాకర్ (హాజీపూర్), ముత్తే సతన్న (గర్మిళ్ల జోన్), మోతపాలుకుల తిరుపతి (సెంట్రల్ జోన్), బెల్లంకొండ మురళి (నస్పూర్ జోన్), ఆకుల అశోక్ వర్ధన్ (శ్రీరాంపూర్ జోన్), పైలేందర్ సింగ్ (బెల్లంపల్లి టౌన్), రామగోని మహీధర్ గౌడ్ (బెల్లంపల్లి రూరల్), రాపర్తి వెంకటేశ్వర్లు (వేమనపల్లి), కోడి రమేష్ (కాసిపేట), రాచర్ల సంతోష్ (తాండూర్), బొల్లెద్ద కేశవరెడ్డి (కన్నెపల్లి), వైద్య శ్రీధర్ (భీమిని), పట్టి వెంకట కృష్ణ (నెన్నెల), రత్నలక్ష్మి నారాయణరెడ్డి (కోటపల్లి), దేవరనేని సంజీవరావు (చెన్నూర్ టౌన్), ఈతం శివకృష్ణ (చెన్నూర్ రూరల్), పనుగంటి మధు (భీమారం), మంత్రి రామయ్య (జైపూర్), బేర సత్యనారాయణ (క్యాతనపల్లి), అక్కల రమేష్ (మందమర్రి టౌన్), మాల్యాల రాజమల్లు (మందమర్రి రూరల్)లను మండల ఇంచార్జిలుగా నియమించినట్లు వివరించారు .ఈ సందర్భంగా నియామకాలు పొందిన నాయకులకు నగునూరి వెంకటేశ్వర గౌడ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని కోరారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేసి జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీరాంపూర్ సింగరేణి ఏరియా జీఎంను కలిసిన "ప్రకృతిమిత్ర" సభ్యులు

## మొక్కను బహూకరించి ప్రకృతి రక్షణపై చర్చించిన ప్రకృతి మిత్రులు




**మంచిర్యాల, 3, జూన్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లాలో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ, కాలుష్య నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ పనిచేస్తున్న "ప్రకృతిమిత్ర" తెలంగాణ పర్యావరణ సామాజిక సంస్థ సభ్యులు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పచ్చని మొక్కను బహూకరించి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. సంస్థ రాష్ట్ర వ్యవస్థాపకుడు, తెలంగాణ ప్రభుత్వ వాల్టా అథారిటీ రాష్ట్ర పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ ప్రకృతిమిత్ర సభ్యులను జీఎంకు పరిచయం చేశారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోసిక మల్లేష్, నాగేశ్వరరావు, కె. రాజు, శరత్ చంద్ర, బోయిన రాజశేఖర్, పీసీబీ బంకమట్టి కళాకారుడు రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్పందించిన మునిగంటి శ్రీనివాస్, ప్రకృతిమిత్ర సంస్థ చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను అభినందించారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి సంరక్షణ కోసం సమాజంలో అవగాహన పెంపొందించేందుకు సంస్థ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు.

# మందమర్రిలో 7న జిల్లాస్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలు.



**మందమర్రి, జూన్ 03(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా పెన్కాక్ సిలాట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న జిల్లాస్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలను మందమర్రి పట్టణంలోని సీఈఆర్‌లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించనున్నట్లు పేర్కొన్నారు.అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ పెన్కాక్ సిలాట్ కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన క్రీడ అని తెలిపారు. ఈ క్రీడలో జాతీయస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగ నియామకాలలో క్రీడా కోటా కింద అవకాశాలు లభిస్తాయని చెప్పారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ క్రీడ ద్వారా క్రీడాకారులు ఉపాధి అవకాశాలు పొందిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో పెన్కాక్ సిలాట్ క్రీడ విస్తరిస్తోందని, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు, ప్రోత్సాహం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈ నెల 14న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రాజేశ్వర్, కోశాధికారి మోయిన్ ఖాన్, సలహాదారు రంగ రమేష్, జాయింట్ సెక్రటరీ వినయ్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అపరిచితులు అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

**నేర నియంత్రణకు ప్రజలు సహకరించాలి.సి.ఐ రమణ మూర్తి.**




**జన్నారం,జూన్3(ప్రజాజ్యోతి)**అపరిచితులు గానీ, అనుమానితులు గానీ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి తెలిపారు. రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో జన్నారం లక్షెట్టిపేట ఎస్సై లు ఉదయ్ కిరణ్,సురేష్ లతో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కార్డన్ సెర్చ్ లో భాగంగా గాంధీ నగర్ లోని ఇంటింటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన వాహన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని దాదాపు 50 ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు.ఈ సందర్భంగా సి.ఐ రమణ మూర్తి మాట్లాడుతూ నేరాల నియంత్రణ కు ప్రజలు సహకరించాలని కోరారు.గంజాయి,మత్తు మత్తు పదార్థాలకు,చెడు వ్యసనాలకు యువత బానిసలు కాకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారిపై నిఘా ఉంచాలని అన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, సరైన వాహనపత్రాలు దగ్గర ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్డన్ సెర్చ్ లో జన్నారం, దండేపెల్లి, లక్షెటిపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుర్దాపుర్‌లో వింత: ఆరు కాళ్లు, రెండు తోకలతో మేక పిల్ల

**ఒక మేకకు జన్మించిన రెండు పిల్లల్లో ఆడపిల్ల వింత రూపం**

**చూసేందుకు తరలివస్తున్న గ్రామస్తులు**



**కెరమెరి, జూన్ 3: ప్రజా జ్యోతి**

కెరమెరి మండలం సుర్దాపుర్ గ్రామంలో వింత సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని ఒక ఇంట్లో మేకకు రెండు పిల్లలు జన్మించాయి. అందులో మగపిల్ల ఆరోగ్యంగా ఉండగా, ఆడపిల్ల మాత్రం ఆరు కాళ్లు, రెండు నాలుకలు, రెండు తోకలతో జన్మించింది. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామస్తులు వింత మేకపిల్లను చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అరుదైన రూపంతో పుట్టిన మేకపిల్లను చూసి గ్రామస్తులు ఆశ్చర్యానికి గురవుతూనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది జన్యులోపం వల్ల జరిగి ఉండవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## రైల్వే అధికారుల తీరు ఆక్షేపణీయం..

**కోర్టు పరిధిలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకోవడం సరికాదు .**

**దౌర్జన్యంగా హద్దులు తొలగించడం పై కోర్టుకు విన్నవిస్తాం. .**

**అడ్వకేట్ ఉదయ్ కిరణ్ .**




**తాండూర్ జూన్ 3( ప్రజాజ్యోతి)** మండలంలోని తాండూర్ శివారులో రేచిని రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో గల స్టీఫెల్ ఇన్ఫ్రా కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన భూమిపై రైల్వే అధికారులు బుధవారం చేపట్టిన చర్యలు తీవ్ర ఆక్షేపనీయమని ఆ సంస్థ అడ్వకేట్ ఉదయ్ కిరణ్ ఆరోపించారు. బుధవారం తాండూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థ మేనేజర్ కిషోర్ గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ భూమిని స్టీఫెన్ ఇన్ఫ్రా కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2021 లో కొనుగోలు చేసిందని ఇట్టి భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డుల ప్రకారంగాని, మోక పరంగా కానీ, సర్వే హద్దుల ప్రకారం అన్ని విధాలుగా ఈ సంస్థకే పూర్తి హక్కులు ఉన్నాయన్నారు. ఇట్టి భూమిపై గతంలో రైల్వే అధికారులు పంపిన నోటీసుకు పూర్తిస్థాయిలో సమాధానం ఇవ్వడం జరిగిందని అనంతరం కోర్టు ద్వారా కూడా సమాధానం ఇచ్చామన్నారు. అయితే ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉందని ఈనెల నాలుగున మరోసారి వాదనలు వినిపించేది ఉందన్నారు. ఈ లోగానే ఎలాంటి కోర్టు ఉత్తర్వులు లేకుండానే రైల్వే అధికారులు దౌర్జన్యంగా ఈ భూమి హద్దులను తొలగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. రైల్వే అధికారులకు రికార్డ్ పరంగా ఏదైనా ఆధారాలు ఉంటే కోర్టు పరిధిలో చూసుకోవాలి గాని ఇలాంటి చర్యలకు పాల్పడడం చట్టరీత్యా నేరం అన్నారు. తమ క్లైంట్ సంస్థకు చెందిన భూ హద్దులు, కట్టడాలు తొలగించడంపై కోర్టుకు ఫిర్యాదు చేస్తామని, బెల్లంపల్లి రైల్వే ఇంజనీరింగ్ అధికారులపై,రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వే సిబ్బందిపై తాండూర్ పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసామన్నారు. తదుపరి కోర్టు ఉత్తర్వులు వచ్చేంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టిన తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని అన్నారు.

# సింగరేణిలో భారీ స్థాయిలో 113 మంది మైనింగ్ అధికారుల బదిలీలు




**మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లో మైనింగ్ విభాగానికి చెందిన 113 మంది అధికారులు, మేనేజర్లు, అదనపు మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్లు, అండర్ మేనేజర్లు, మైనింగ్ ఇంజినీర్లు, మేనేజ్‌మెంట్ ట్రైనీలకు భారీ స్థాయిలో బదిలీలు, పోస్టింగ్‌లు కల్పిస్తూ సంస్థ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెల్ విడుదల చేసిన కార్యాలయ ఉత్తర్వుల ప్రకారం ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వచ్చాయి. సంస్థ అవసరాలు, పరిపాలనా సౌలభ్యం, గనుల ఉత్పత్తి లక్ష్యాల సాధన, వివిధ ఏరియాల్లో అనుభవజ్ఞులైన అధికారుల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది. రామగుండం, భూపాలపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి, కొత్తగూడెం, యెల్లందు, తదితర ఏరియాల మధ్య అధికారులు పెద్ద ఎత్తున పరస్పరం బదిలీ అయ్యారు. మంచిర్యాల ఏరియా సేఫ్టీ విభాగంలో పనిచేస్తున్న ఏజీఎం దివ్వ వెంకట రామారావును జనరల్ మేనేజర్ కార్యాలయానికి ప్రత్యేక అధికారిగా నియమించగా, సీఏజీఎంఓ కార్యాలయంలో పనిచేస్తున్న బసవోజు శ్రీనివాసాచార్యను పీకేఓసీ ప్రాజెక్టు అధికారిగా, కే ఓసీ--2లో పనిచేస్తున్న మిడిదొడ్డి గోవిందరావును కాగజ్‌నగర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయానికి ప్రత్యేక అధికారిగా బదిలీ చేశారు. నైనీ ప్రాజెక్టులో పనిచేస్తున్న బింగి మాధవరావును కే ఓసీ--2 ప్రాజెక్టు అధికారిగా, బ్రజేష్ కుమార్‌ను నైనీ ప్రాజెక్టు అధికారిగా నియమించారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్‌కే--5 గ్రూప్ అధికారిగా ఉన్న ఎన్. శ్రీధర్‌ను ఆర్‌కే--7 గ్రూప్‌కు బదిలీ చేశారు. మేనేజర్ల స్థాయిలో పాకా రవికిరణ్, పి. శ్రీరంగారెడ్డి, బి. మల్లేశం, వి.ఎన్.ఎస్. ప్రసాద్ భరత్ కుమార్, బి. రమేశ్, అవుల సంపత్ కుమార్, మాథ్యూస్ జాన్సన్, కె. వెంకటేశ్వర్ రెడ్డి, పొనుగోటి శ్రీనివాస్, ఎండీ నజీర్, ఆర్. భాస్కర్‌రావు, మిట్టపల్లి గంగాధర్, వి.సూర్య జయచంద్ర, షేక్ కాలేషా, డి. వెంకటేశ్వర్లు, జి. మహేశ్ తదితరులకు కొత్త బాధ్యతలు అప్పగించారు. అదనపు మేనేజర్ల విభాగంలో స్వరూప్ కుమార్ సాహు, శ్రీనివాస్ కడాసి, మర్రి కొమరయ్య, అల్లాదుర్గం మధు, బి. సత్యనారాయణ, చీకటి రమేష్, రవి శంకర్ వత్స, రవీంద్ర నిఖిల్ అయ్యర్, వాడే అప్పారావు, ఎం. లింగబాబు, ఎం. సునీల్ కుమార్, నీలేష్ సి. మహేంద్ర, తాండ్ర శ్రీనివాస్, భూక్యా భాంగ్యా, రత్నం శ్రీనాథ్, జి. నాగరాజు, రమేష్ సత్యూరి, ఎం.డి. ఆసిఫ్ యాసీన్‌లకు వివిధ గనులు, ప్రాజెక్టులు, కార్పొరేట్ విభాగాల్లో పోస్టింగ్‌లు కల్పించారు. డిప్యూటీ మేనేజర్ల విభాగంలో ఎం. తిరుపతి, గోలి రాజేష్ కుమార్, జె. ప్రసాద్, అరెం వెంకటేశ్వర్లు, ఎం. వెంకటేశ్, కిశోర్ బాబు, కల్లేపల్లి హేమంత్, చందుపట్ల మధుకర్, శేషోజ్జల అనిల్ సింగ్, నాయని మధుసూదన్ రావు, కదార్ల పూర్ణచందర్, కోట జశ్వంత్, బోడకుంట మహేందర్, ఎనగందుల దిలీప్, సప్పిడి కృష్ణప్రసాద్, అమనగంటి కిరణ్ కుమార్ తదితరులు కొత్త స్థానాలకు బదిలీ అయ్యారు. మరో జాబితాలో కర్నేకంటి రవి, డీకొండ సాయితేజ, అజీకురా సంతోష్ కుమార్, కంభం వెంకటరమణారెడ్డి, ఆర్. మురళీకృష్ణ, వి. రాజా, ఈద రామ్‌కుమార్, చి. సదయ్య, బాబ్జీ బుట్టి, గడ్డాల నాగరాజు, కామేశ్వరరావు ముదిమడుగులు, నాగునూరి రవి, యర్లపాటి వెంకటేశ్వరరావు, మర్రి రమేష్, పంకజ్ కుమార్ సింగ్, మురుకుంట్ల ప్రశాంత్, మద్ది రంజిత్ కుమార్‌లకు పోస్టింగ్‌లు కల్పించారు. అలాగే ఆసారి మురళీకృష్ణ యాదవ్, షేక్ వసీమ్ అక్రం, సయ్యద్ హబీబ్, బి. కృష్ణమురళి, బొద్దు నరేశ్, కొట్టె వివేకానంద, జంగం మూర్తి, ఎల్. మనోజ్ లక్ష్మణ్, హస్మండ్ల చంద్రమౌళి, కనవేని తిరుపతి, గాజుల ప్రసన్న కుమార్, కుంబార్కర్ పృథ్వీరాజ్, తంబళ్ల అవినాష్, సిరిసేటి శ్రీకాంత్, మహమ్మద్ తాజ్, నిమ్మటూరి పార్థసారథి తదితరులను వివిధ ఏరియాల్లోని గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, కార్పొరేట్ విభాగాలకు బదిలీ చేశారు. సింగరేణిలో ఇటీవల ఉత్పత్తి లక్ష్యాల పెంపు, కొత్త ప్రాజెక్టుల విస్తరణ, మానవ వనరుల సమర్థ వినియోగం, పరిపాలనా సామర్థ్యాల పెంపు, ఖాళీల భర్తీ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ భారీ పునర్వ్యవస్థీకరణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఒకేసారి 113 మంది మైనింగ్ అధికారులకు బదిలీలు కల్పించడం ఇటీవలి కాలంలో అత్యంత కీలక పరిపాలనా నిర్ణయంగా భావిస్తున్నారు. ఈ బదిలీలతో వివిధ గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, కార్పొరేట్ విభాగాల్లో పనితీరు మరింత మెరుగుపడుతుందని సంస్థ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్‌కు టీఎన్జీవో ఘన సన్మానం



**మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల ఇరిగేషన్ శాఖలో నూతనంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన పి. ప్రభాకర్‌ను టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి నేతృత్వంలో సంఘ ప్రతినిధులు ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేలా కృషి చేయాలని ఆకాంక్షిస్తూ సంఘ నాయకులు అభినందనలు తెలిపారు. ఉద్యోగులు, ప్రజల సమస్యల పరిష్కారంలో ఇరిగేషన్ శాఖ కీలక పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొద్దు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపూరావు, ఉపాధ్యక్షులు తిరుపతి రాంకుమార్, సంయుక్త కార్యదర్శి సునీత, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు యూసఫ్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతికి టీఎన్జీవో ఘన సన్మానం



**మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి):**మంచిర్యాల ఎక్సైజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొంది నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీ తిరుపతిని టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి నేతృత్వంలో సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, పదోన్నతి పొందిన తిరుపతి తన అనుభవం, సేవాభావంతో శాఖ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అందరి సహకారంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొద్దు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపూరావు, ఉపాధ్యక్షుడు తిరుపతి రాంకుమార్, సంయుక్త కార్యదర్శి సునీత, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు యూసఫ్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే భూమి స్వాధీనం..! బందోబస్తు మధ్య భూ హద్దుల తొలగింపు

**జెసిబిల సహాయంతో కట్టడాల కూల్చివేత.**



**తాండూర్ జూన్ 3 ప్రజాజ్యోతి** మండలంలోని రేచిని రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో గల భూమిని బుధవారం రైల్వే అధికారులు స్వాధీనం చేసుకున్నారు.తెల్లవారు జామున బెల్లంపల్లి రైల్వే ఇంజనీరింగ్ అధికారులు జెసిబిలు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ,సివిల్ పోలీసులతో తోపాటు పెద్ద ఎత్తున రైల్వే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని రైల్వే శాఖకు ఓ ప్రైవేటు సంస్థకు మధ్య వివాదాస్పదంగా ఉన్న భూమి చుట్టూ గల హద్దులను, అందులోని కట్టడాలను తొలగించారు. నేషనల్ హైవేను అనుకొని నిర్మాణంలో ఉన్న ఓ కట్టడాన్ని సైతం కూల్చివేశారు. పెద్ద ఎత్తున రైల్వే అధికారులు, పోలీసులు, రైల్వే సిబ్బంది ఈ కూల్చివేతల్లో పాల్గొనడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇది చూసేందుకు స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సుమారు నాలుగు గంటల పాటు ఏక బిగిన రైల్వే అధికారులు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఘటనపై బెల్లంపల్లి రైల్వే శాఖ కు చెందిన ఓ ఇంజనీరింగ్ అధికారిని వివరణ కోరగా రైల్వే ఆస్తులను కాపాడుకోవడం నిత్య చర్యల్లో భాగమన్నారు. గతంలో ఈ భూమిపై కోర్టు స్టే ఆర్డర్ ఉన్నదని, ప్రస్తుతం అది తొలగిపోయిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకే ఈ భూమిని రైల్వే శాఖ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందులో పెద్ద ప్రత్యేక విషయం ఏమీ లేదని కొట్టిపారేశారు. ఈ తొలగింపుల్లో బెల్లంపల్లి రైల్వే ఇంజనీరింగ్ శాఖ అధికారులతో పాటు తాండూర్ సీఐ దేవయ్య తాండూర్ తాళ్ల గురజాల ఎస్సైలు ప్రసాదరావు రామకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



కెరమెరి, జూన్ 3(ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేరమెరి మండలంలోని అగర్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ వడ్లురే రోజా సోనాజీ జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రత్యేకంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజు, అంగన్‌వాడీ కార్యకర్త చంద్రకళ, ఉప సర్పంచ్ ముఠా సుజాత, వార్డు సభ్యుడు బిర్ షావ్, గ్రామ పెద్దలు భీమ్‌రావ్, మాణిక్‌రావ్, ఆనంద్‌రావ్, మెహ్పుత్‌రావ్, తిరుపతి, లచ్చు, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ గోటు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**చెన్నూరు నియోజకవర్గ స్థాయి సదస్సులో నాయకుల పిలుపు**




జైపూర్ , జూన్ 3 (ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని సాగర్ రావు బిల్డింగులో చెన్నూరు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నియోజకవర్గ స్థాయి సదస్సు బుధవారం నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జలంపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ సమన్వయం చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత బలోపేతానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామ స్థాయిలో నూతన కమిటీల ఏర్పాటు, జెండా గద్దెల నిర్మాణం చేపట్టాలని సూచించారు. మాదిగ పల్లెల్లో యువతను చైతన్యపరిచే లక్ష్యంతో 'గో టు విలేజ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, చెన్నూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, మండలాల్లో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిడి సారంగా మాదిగ, చెన్నూర్ శ్రీనివాస్ మాదిగ, చిప్పకుర్తి సతీష్ మాదిగ, ఇరుగురాళ్ల మల్లేష్ మాదిగ, గాలిపెల్లి సత్యనారాయణ మాదిగ, వేల్పుల సతీష్ మాదిగ, తోకల మహేష్ మాదిగ, రాజు మాదిగ, శివ మాదిగ, మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు ఏ చిన్న సమస్య వచ్చినా అండగా నిలుస్తా

**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

**తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికుల పాత్ర చారిత్రాత్మకం**

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**



మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి): సింగరేణి ఉద్యోగులకు ఏ చిన్న సమస్య వచ్చినా అండగా నిలుస్తా అని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు హామీ ఇచ్చారు .తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సింగరేణి వ్యాప్తంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియాలో జీఎం మునిగంటి శ్రీనివాస్ సారథ్యంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జీఎం మునిగంటి శ్రీనివాస్, ఆయన సతీమణి, సేవా అధ్యక్షురాలు ఉమారాణికి సెక్యూరిటీ విభాగం సిబ్బంది, సింగరేణి విద్యాసంస్థల విద్యార్థులు మార్చ్‌పాస్ట్‌తో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేడుకల ప్రాంగణంలో శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ విభాగాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను జీఎం దంపతులు ప్రారంభించి పరిశీలించారు. అనంతరం ముఖ్య అతిథి ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన సకల జనుల సమ్మెలో సింగరేణి కార్మికులు ముందువరుసలో నిలిచి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ విజయానికి సింగరేణి కార్మికుల త్యాగాలు, పోరాట పటిమ ఎంతో దోహదపడిందన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం విశేష సహకారం అందించిందని తెలిపారు. సింగరేణి ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ఇంకా ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలని కోరారు.



ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా తాను అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి ప్రాంత ప్రజలు తన నియోజకవర్గ ప్రజలేనని, వారి సంక్షేమం కోసం ఎంతవరకైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. సింగరేణికి సంబంధించిన బొగ్గు బ్లాకులు సంస్థకే దక్కేలా ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి వద్ద ప్రత్యేకంగా చర్చించి 35 సంవత్సరాలు దాటిన 400 మందికిపైగా డిపెండెంట్లకు వారసత్వ ఉద్యోగాల అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు. కోల్ ఇండియా తరహాలో సింగరేణి ఉద్యోగులకు ఇన్‌కమ్ ట్యాక్స్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించేందుకు యాజమాన్యంతో చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలోనే ఆ అంశంలో కూడా సానుకూల నిర్ణయం వెలువడే అవకాశముందని చెప్పారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ వాటిని దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు .వేడుకల్లో విద్యార్థులు, కళాకారులు, ఉద్యోగులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద నృత్యాలు, దేశభక్తి గీతాలు, నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఆర్కే-7 గనికి చెందిన సీనియర్ అండర్ మేనేజర్ శశాంక్‌ను ఘనంగా సత్కరించారు. అలాగే కోల్ ఇండియా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, ఉత్తమ సేవా సభ్యులు, వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జీఎం మునిగంటి శ్రీనివాస్, ఉమారాణి దంపతులు సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు ఉమారాణి, ఎస్‌వోటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన జిల్లా బీసీ సహాయ సంక్షేమ అధికారికి టీఎన్జీవో ఘన సన్మానం

మంచిర్యాల, 3, జూన్ (ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లాలో నూతనంగా జిల్లా బీసీ సహాయ సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టిన క్రాంతి కిరణ్‌ను తెలంగాణ ఎన్జీవో సంఘం (టీఎన్జీవో) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి నేతృత్వంలో సంఘం ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, బీసీ సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉద్యోగ సంఘాల సహకారం కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షుడు తిరుపతి రాంకుమార్, సంయుక్త కార్యదర్శి సునీత, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మోసిన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆసిఫాబాద్‌లో ఎస్పీ నితికా పంత్ ఫుట్ పెట్రోలింగ్

హెల్మెట్ ధరించిన వాహనదారులకు అభినందనలు

ట్రాఫిక్ నిబంధనల పాటింపుపై అవగాహన



ఆసిఫాబాద్, జూన్ 03 ప్రజా జ్యోతి రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతలు, ప్రజల భద్రత పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ నితికా పంత్ బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలో పోలీసు అధికారులతో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.కంచుకోట నుంచి గాంధీ చౌక్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, పైకాజీ నగర్ మీదుగా మెయిన్ రోడ్ వరకు కాలినడకన వెళ్లి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మార్గమధ్యంలో ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు కోల్పోవడంతో పాటు కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులను ఎస్పీ నితికా పంత్ అభినందిస్తూ "బెస్ట్ సిటిజన్స్ ఇన్ ఆసిఫాబాద్" అంటూ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ అశోక్, టౌన్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, ఇన్‌స్పెక్టర్లు రమేశ్, వేణుగోపాల్, ఎస్సైలు మధుకర్, రవికుమార్, విక్రమ్, మహేందర్, ఉల్లాస్, శ్యామ్ రామ్, మోహన్ కుమార్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సభల్లో ప్రజాతీతీత సమస్యలపై చర్చించాలి కలెక్టర్ కె. హరిత




ఆసిఫాబాద్, జూన్ 3 ప్రజా జ్యోతి జిల్లాలో జూన్ 4, 6, 8, 10 తేదీల్లో నిర్వహించే గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించి ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి నాణ్యత, పరిశుభ్రత, డ్రైనేజీ నిర్వహణ, దోమల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచడంతో పాటు నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు. ఓటరు నమోదు, టీబీ నిర్మూలన, సంక్షేమ పథకాల అమలు, 99 రోజుల యాక్షన్ ప్లాన్ పనుల పురోగతిపై గ్రామ సభల్లో చర్చించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్టిపిపిలో ఏజీఎం (ఈ �& ఎం)గా బాధ్యతలు చేపట్టిన వి.వి. సుధాకర్ రెడ్డి

- జీఎం కార్యాలయంలో ఘన స్వాగతం

-- అధికారులు ఉద్యోగుల శుభాకాంక్షలు



జైపూర్ జూన్ 03 ప్రజా జ్యోతి సింగరేణి ఈ & ఎం అధికారుల తాజా బదిలీలలో భాగంగా రామగుండం-3 ఏరియాలో ఏరియా ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన ఏజీఎం (ఈ & ఎం) వి.వి. సుధాకర్ రెడ్డి జైపూర్ ఎస్టిపిపికి బదిలీపై వచ్చి, బుధవారం జీఎం కార్యాలయంలో ఏజీఎం (ఈ & ఎం)గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జీఎం (పీసీఎస్ & ఓ అండ్ ఎం)ఎం. మదన్ మోహన్, ఏజీఎం (పీసీఎస్)సూర్యనారాయణ రాజు, సుధాకర్ రెడ్డి కి పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరం వివిధ విభాగాల అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జీఎం కార్యాలయ ఉద్యోగులు వివిధ విభాగాల ఉద్యోగులు సుధాకర్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (యాష్) స్వామిరాజు, డీజీఎం (ఎఫ్‌జీడీ)మహేందర్, ఎస్‌వో టు ఈడీ వెంకటయ్య, ఎస్ఈ (సివిల్)బి. రాము, ఎస్ఈ (సేఫ్టీ)పులి సురేష్, ఈఈ (ఈ & ఎం)విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అనంత రత్నాకర్, ఇతర అధికారులు పాల్గొనగా కొత్త బాధ్యతల్లో వి.వి. సుధాకర్ రెడ్డి విజయవంతంగా సేవలందించాలని అధికారులు, ఉద్యోగులు ఆకాంక్షించారు.

## కెరమెరి పంచాయతీ కార్యదర్శిగా షేక్ ఇర్ఫాన్ బాధ్యతల స్వీకరణ

శాలువాతో సన్మానించిన సర్పంచ్ ఆనందరావు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన




కెరమెరి, జూన్ 03 ప్రజా జ్యోతి కెరమెరి గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా షేక్ ఇర్ఫాన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సిర్పూర్-యు మండలం పుల్లారా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన ఇర్ఫాన్ సాధారణ బదిలీలో భాగంగా కెరమెరి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధుల్లో చేరారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెందోర్ ఆనందరావు, ఉపసర్పంచ్ శ్రీకాంత్, సిబ్బంది కార్యదర్శి ఇర్ఫాన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచ్ ఆనందరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో, సమర్థంగా పని చేస్తూ మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామ అభివృద్ధికి అందరితో సమన్వయంతో పని చేయాలని కోరారు.కార్యక్రమంలో పెందోర్ శ్రీనివాస్, సిబ్బంది గడ్డల వెంకన్న, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల నుంచి జాతీయ స్థాయికి నేషనల్ క్రికెట్ లీగ్‌కు ఎంపికైన ఆసిఫాబాద్ యువకుడు




ఆసిఫాబాద్ జూన్ 3 ప్రజా జ్యోతి హైదరాబాద్‌లోని సెంచూరియన్ మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన అండర్-16 సెలక్షన్ పోటీల్లో ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన గిరిజన యువకుడు బాదావత్ శ్రీచంద్ నాయక్ ప్రతిభ కనబరిచి నేషనల్ క్రికెట్ లీగ్‌కు ఎంపికయ్యాడు.తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో మారుమూల గిరిజన గ్రామానికి చెందిన శ్రీచంద్ నాయక్ తన ఆటతీరుతో సెలక్టర్లను ఆకట్టుకున్నాడు. శ్రీచంద్ నాయక్, బాదావత్ శివప్రసాద్ - రజిత దంపతుల చిన్న కుమారుడు. కుమారుడు జాతీయ స్థాయి లీగ్‌కు ఎంపిక కావడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని స్థానికులు ఆకాంక్షించారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి




మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి): గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటీఐ) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి సూచించారు. బుధవారం ఆర్‌సెటీఐ కార్యాలయంలో ప్రారంభమైన 14 రోజుల జూట్ బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూట్ ఉత్పత్తుల రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని ఆయన తెలిపారు. శిక్షణలో భాగంగా ప్రత్యేక శిక్షకుల ద్వారా జూట్ బ్యాగుల తయారీ సాంకేతికత, నాణ్యత ప్రమాణాలు, ముడి పదార్థాల ఎంపిక, ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్ టెక్నిక్స్, వ్యక్తిత్వ వికాసం, ఇతర నైపుణ్యాభివృద్ధి అంశాలపై కూడా శిక్షణ అందించనున్నట్లు వివరించారు. శిక్షణ పూర్తైన అనంతరం స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలనుకునే అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, అర్హులైన వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించేలా సహకారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యా కార్యక్రమ అధికారి శ్రీనివాస్, ఆర్‌సెటీఐ సంచాలకులు ఆశిష్ వార్లే, కార్మల్ పాఠశాల ప్రిన్సిపల్ సారూప్యతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్మశానవాటికకు దారి నిర్మాణానికి శ్రీకారం

**ఒర్రెపై పైపులు వేసి రహదారి ఏర్పాటు**

**చైర్మన్ ఆకాష్, కౌన్సిలర్ గోవిందు ప్రారంభం**





**ఆసిఫాబాద్ జూన్ 3 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ పట్టణం లోని దస్నాపూర్ రెండో వార్డులో స్మశానవాటికకు వెళ్లే మార్గంలో రహదారి నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ ఆకాష్, రెండో వార్డు కౌన్సిలర్ గోవిందు శ్రీకారం చుట్టారు. దస్నాపూర్ కాలనీవాసులు స్మశానవాటికకు వెళ్లేందుకు మధ్యలో ఉన్న ఒర్రెపై కల్వర్టు లేకపోవడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీవాసుల సమస్యను గుర్తించిన చైర్మన్, వార్డు కౌన్సిలర్ బుధవారం ఒర్రెపై పైపులు వేసి రహదారి ఏర్పాటు పనులు ప్రారంభించారు. రహదారి ఏర్పాటుతో తమ ఇబ్బందులు తొలగిపోయాయని రెండో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సంజు, మోహన్, ప్రణయ్, శ్రావణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి జూన్ 3, ప్రజా జ్యోతి:** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలంలోని ఓం రైస్ మిల్, బెజ్జాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, అన్నపూర్ణ రైస్ మిల్, కిష్టాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, సుముఖ గోదాం లను మండల తహసిల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం దాదాపు 1 లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలుగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి ధాన్యం తరలించేందుకు ట్రాక్టర్లను సైతం వినియోగించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, నిర్దేశిత సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న రక్తదాత

**మొదటిసారి రక్తదానం చేసిన సామల అఖిల్‌కు అభినందనలు**

**దైలీ క్రికెట్ యూత్, సురేఖ కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు**



**ఆసిఫాబాద్ జూన్ 3 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం అర్లి గ్రామానికి చెందిన గుర్నూలే సురేఖ (30)కు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సమాచారం అందుకున్న సామల అఖిల్ వెంటనే స్పందించారు. ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రానికి వచ్చి మొదటిసారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అఖిల్ చేసిన ఈ సహాయానికి దైలీ క్రికెట్ యూత్, సురేఖ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజ సేవకుడు ఎంగలి రాకేష్ కుమార్ మాట్లాడుతూ, అత్యవసర సమయంలో ముందుకొచ్చి ప్రాణం నిలిపిన అఖిల్ ఆదర్శనీయుడని కొనియాడారు. యువత రక్తదానం లాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో 100% సీట్లు భర్తీ చేయాలి

**ప్రవేశాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి:**

**విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా**

**ఉపాధి అవకాశాలున్న కోర్సులను ప్రారంభించాం**



**ఆసిఫాబాద్ జూన్ 3 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల్లో 100 శాతం సీట్లు భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సులను ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల బలోపేతం కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని, ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థుల సంఖ్య 100 శాతం ఉండేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యాధికారుల తో సమీక్షలు, బడిబాట కార్యక్రమాల ద్వారా విద్యార్థుల నమోదు పెంచుతున్నామని వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ, మాధ్యమిక విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.


## ప్రతి నెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహించాలి



**రామకృష్ణాపూర్,జూన్ 3 (ప్రజా జ్యోతి):**కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రామకృష్ణాపూర్ సివిల్ డిపార్ట్మెంట్ లో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఫిట్ సెక్రటరీ దబ్బేటి సంతోష్ ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్మెంట్ జూనియర్ ఇంజనీర్ విజయ్ కుమార్, సీనియర్ ఓవర్‌సీస్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు.?ప్రతి నెలా రెండు మెడికల్ బోర్డులు నిర్వహించాలని, కొత్త నియామక ఉత్తర్వులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 54 వేల కోట్ల బకాయిలను రాబట్టాలని, గైహాజరు పేరిట తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కన్నం రవి, మల్లేశ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రాంతంలో టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటన

**బాయిబాట' పేరుతో కార్మికులతో ముఖాముఖి సమావేశాలు**




**మంచిర్యాల, 3, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణా రక్షణ సేన (టిఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈ నెల 15 నుంచి సింగరేణి ప్రాంతంలో విస్తృత పర్యటన చేపట్టనున్నారు. 'బాయి బాట' కార్యక్రమం పేరుతో ఈ నెల 15 నుంచి ఈ నెల 20 వరకు సింగరేణిలోని అండర్‌గ్రౌండ్, ఓపెన్‌కాస్ట్ గనుల వద్ద కార్మికులతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోనున్నారు. మొదటి విడత పర్యటనలో భాగంగా 6 రోజుల పాటు 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని సింగరేణి ప్రాంతాలను సందర్శించనున్నారు. ఈ నెల 15న చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి ఏరియాలో, 16న మంచిర్యాల నియోజకవర్గంలోని శ్రీరాంపూర్ ఏరియాలో పర్యటి స్తారు. ఈ నెల 17, 18 తేదీల్లో రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఆర్జీ--1 ఏరియా, ఆర్జీ--2 ఏరియాల్లో కార్మికుల తో సమావేశాలను నిర్వహిస్తారు. 19న మంథని నియోజకవర్గం లోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు, ఆర్జీ--3 ఏరియాను సందర్శిస్తారు. 20న భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని భూపాలపల్లి ఏరియా బొగ్గుగనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల్లో పర్యటించి సింగరేణి కార్మికులతో ముఖాముఖి సమావేశాలు నిర్వ హించనున్నారు. ఈ పర్యటన ద్వారా సింగరేణి కార్మికుల సమస్య లు, సంక్షేమ అంశాలు, ఉద్యోగ భద్రత తదితర విషయాలపై చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకోవడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కాగా కల్వకుంట్ల కవిత తెలంగాణా రక్షణ సేన (టిఆర్ఎస్) రాజకీయ పార్టీకి అధ్యక్షురాలుగా మాత్రమే కాకుండా సింగరేణి లోని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (ఎచ్ఎంఎస్) కు కార్మిక సంఘంకు గౌరవ అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు.

## డ్రైనేజ్ పనులను పరిశీలించిన చైర్‌పర్సన్ సంధ్యారాణి



**రామకృష్ణాపూర్,జూన్ 3 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ చౌక్ ప్రాంతంలో నగర అభివృద్ధి నిధులతో చేపడుతున్న డ్రైనేజ్ పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి పనులను పరిశీలించారు. డ్రైనేజ్ నిర్మాణం వల్ల స్థానికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కూతురు ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ రామిడి ఉమాదేవి, కుమార్, యూత్ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,మణి, మున్సిపల్ అధికారులు అవినాష్, రాజశేఖర్, స్థానికులు లక్ష్మా రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్‌లో తాగునీటి సమస్యకు చెక్

**మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు చొరవతో నూతన బోరుబావి ఏర్పాటు**



**కేరమెరి, జూన్ 3 ప్రజా జ్యోతి** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేరమెరి మండలం స్వాంగ్వి గ్రామపంచాయతీ పరిధిలోని రాంపూర్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన బోరుబావిని ఏర్పాటు చేశారు.గ్రామంలో తాగునీటి కొరతపై సమాచారం అందుకున్న ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు వెంటనే స్పందించి బోరుబావి ఏర్పాటు చేయించ డంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.రాంపూర్ గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించిన ఆత్రం సక్కుకు మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విమలబాయి బాపురావు గ్రామ పటేల్ పాల్గొన్నారు.

# ఖానాపూర్ కొత్తపేట లో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**ఖానాపూర్ జూన్ 3( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలం కొత్తపేట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం ప్రారంభించారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని గ్రామస్థాయి నుంచి పట్టణ మండల జిల్లా స్థాయిలో ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్న తీర్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ 24 గంటలు ప్రజా సమక్షంలోనే ఉంటుందన్నారు అనంతరం కొత్తపేటసర్పంచ్ నీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పతకాలను ప్రజలకు తెలియజేసేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మహిళా సంఘం ద్వారా భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ ద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్ ఖానాపూర్ పట్టణ కౌన్సిలర్లు రాజు రా సత్యం నిర్మల రమేష్ లక్ష్మీపతి గౌడ్ మండల తాసిల్దార్ సుజాత మండల అభివృద్ధి అధికారి రాథోడ్ రాధా ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు ఎంఈఓ సంధ్యారాణి గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ డిపార్ట్మెంట్లో మహిళలకు అవకాశం కల్పించాలి అల్లూరి కృష్ణవేణి



**సారంగాపూర్, జూన్ 03,ప్రజా జ్యోతి** నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ డిపార్ట్మెంట్ బలోపేతంలో మహిళలను కూడా బలోపేతం చెయ్యాలని కోరిన రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణ వేణి తెలంగాణ పిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా కమిటీ బలోపేతం కై శ్రీ సమతా సుదర్శన్ గ రావడం జరిగింది. దాంట్లో భాగంగా సమత సుదర్శన్ గారిని కోరడం జరిగింది. ప్రతి మండల కమిటి విలేజ్ కమిటీ మరియు జిల్లా కమిటీలో మహిళలను చేర్చుకోవాలని కృష్ణ వేణి అన్నారు.అదే విధంగా మహిళలు కూడా సమానత్వంగ పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ అభివృధి పథంలో వెళ్తుంది కావున మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# సొంత ఇంటి కల నెరవేర్చిన ఎమ్మెల్యేకు ఉద్వేగంతో కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

**ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ జూన్ 3( ప్రజా జ్యోతి)** దశాబ్దాలు గడిచిన దయనీయ స్థితిలో మగ్గుతున్న కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు రుణపడి ఉన్నామని పలువురు లబ్ధిదారులు ఉద్వేగంతో అన్నారు తమ కుటుంబం పేద మధ్యతరగతికి చెందినదని తన తండ్రి బయట దేశాలకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తూ సంపాద చదువులకే సరిపోగా ఇంటిని కట్టుకోలేని దయనీయ స్థితిలో ఇందిరమ్మ పథకంలో 5 లక్షలు మంజూరు చేసి సొంత ఇల్లు కట్టుకునేలా ప్రేరేపించిన ప్రభుత్వానికి పాలకులకు ఖానాపూర్ ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు మండలంలోని భాదనకుర్తి గ్రామంలో ఓ బాలిక తమ ఆవేదనను వ్యక్తంచేసి కృతజ్ఞత పూర్వకంగా ఆ కుటుంబం ఎమ్మెల్యే ను శాలువతో సత్కరించారు ఖానాపూర్ మండలం బాదన్ కుర్తి లో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జపటేల్ ఆ గ్రామ సర్పంచ్ పార్శపు రోహిత శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవారి సొంతింటి కల నెరవేరుతుందని.ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, తోపాటు ఎంపీడీవో రాథోడ్ రాధా మండల పార్టీ అధ్యక్షులు జంగిల్ శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం ఖానాపూర్ పట్టణ కౌన్సిలర్లు రాజూరా సత్యం నిమ్మల రమేష్ గుడాల రాజన్న గ్రామస్తులు హౌసింగ్ ఏఈ, గ్రామ కార్యదర్శి సురేందర్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు టీకాలు తప్పక వేయించాలి

-హెచ్ఈఓ పవార్ రవీందర్

**నేరడిగొండ, జూన్ 03( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమాన్ని యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్ ఈ ఓ) పవార్ రవీందర్ మరియు హెల్త్ సూపర్వైజర్ సంతోష్ మాట్లాడుతూ, 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రకాల వ్యాక్సిన్లను తప్పనిసరిగా వేయించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బాలికల ఆరోగ్య సంరక్షణ కోసం (హెచ్పీవీ) వ్యాక్సిన్ ఎంతో కీలకమైనదని, దీనిని సకాలంలో వేయించాలని వారు స్పష్టం చేశారు. నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని



రోజుల్లోనూ వ్యాక్సినేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్య సిబ్బంది మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**భద్రత ద్వారా మంజూరైన రూ.8 లక్షల ఆర్థిక సహాయ పత్రాల అందజేత**

**జనవరి 5న గుండెపోటుతో మరణించిన కానిస్టేబుల్ రా థోడ్ విలాస్ కుటుంబానికి సాయం**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 3 (ప్రజా జ్యోతి)**బాధిత కుటుంబాలకు పోలీ సు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 5న ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న 201 2 బ్యాచ్ కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ (35) గుండెపోటుతో మృతి చెందారు. స్వర్గస్తులైన కానిస్టేబుల్కు భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు రాథోడ్ రష్మిక, రాథోడ్ తనిష్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కా ర్యాలయంలో రాథోడ్ విలాస్ కుటుంబ సభ్యులైన భార్య జ్యోతి, అన్నయ్య కైలాష్లకు భద్రత పథకం ద్వారా మంజూరైన రూ. 8 లక్షల ఆర్థిక సహా యానికి సంబంధించిన పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. ఇందులో భార్య జ్యోతికి రూ. 4 లక్షలు, పిల్లలు రాథోడ్ రష్మిక, రాథో డ్ తనిష్ల పేర్లపై తలా రూ. 2 లక్షల చొప్పున ఫి క్స్డ్ డిపాజిట్లు



చేయడం జరిగింది. కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ మరణం పోలీసు శాఖకు తీరని లోటని ఎస్పీ పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి పో లీసు శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ప్రభుత్వం ద్వారా రావలసిన అన్ని లబ్ధులు త్వరగా అందేలా చ ర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శివకుమార్, సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు లేని తెలంగాణ నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 3 (ప్రజా జ్యోతి)** ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించే గ్రా మ, వార్డుసభలను సమన్వ యంతో పనిచేసి విజయవం తం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదే శించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాల్ నుండి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ,వార్డ సభల నిర్వహణ, ఏర్పా ట్లు, జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో ఆయన గూగుల్ మీట్ ద్వారా సుదీర్ఘ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాలికలో భాగంగా రేపటి నుండి జూన్ 12 వరకు నిర్వ హించ తలపెట్టిన 'గ్రామసభల'ను అధికారులు సమన్వ యంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారుల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి లోపాలు జరగకుండా చూడాల ని, రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణానికి అధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా జనగణ న, భూభారతి పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అలాగే, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో లైఫ్ టైమ్ మెంబర్షిప్ తీసుకునేలా అధి కారులు చొర వ చూపాలన్నారు. రాబోయే వర్షాలు, వరదల వల్ల ప్రాణ, ఆస్తినష్టా లు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను అప్రమత్తం చేశారు. విద్యుత్ శాఖ




అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, విరిగిన విద్యుత్ స్తంభాలను, వేలాడు తున్న ప్రమాదకర విద్యుత్ తీగలను వెంటనే సరిచేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు విద్యాశాఖకు సంబంధించి, పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా బడిబాట' కార్యక్రమాన్ని ప్రతి ష్టాత్మకం గా తీసుకొని, ప్రభు త్వ పాఠశాలల్లో విద్యార్థుల న మోదును పెంచే లా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ గూగుల్ మీట్ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈఓ రవి, డీఆర్ డీఓ రవీంద ర్, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్, విద్యు త్ శాఖ ఎస్ఈ శేషరావు, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, తదితర జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోనాల మండలంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శ



**సోనాల, జూన్ 03 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండలంలోని సంపత్ నాయక్ తాండ గ్రామానికి చెందిన రాథోడ్ తుకరాం భార్య ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించా రు. వీరి వెంట మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సకారం, సుధీర్ రెడ్డి, రాంకిషన్, బాబులాల్, రవీందర్ జాదవ్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఈశ్వర్, ఆసీఫ్, రమణ, ప్రదీప్, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని ఉచిత వసతులతో కార్పోరేట్ స్థాయి విద్య బోధన

**బాదనకుర్తిలో పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే :వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ జూన్ 3( ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని ఉచిత వసతులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడానికి సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంచనాలు లేకుండా అడిగిందే తడవుగా విద్యా సౌకర్యాలకు నిధులు మంజూరు చేస్తూ,మధ్యాహ్న భోజన పథకాన్ని సైతం ప్రారంభిస్తున్నారని ప్రజలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చదవాలని ఎమ్మెల్యే వెడమ భోజు పటేల్ కోరారు బుధవారం ఖానాపూర్ మండలం బాధనకుర్తి లో నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగించారు గ్రామస్తులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు, విద్యార్థులతో గదులు తిరుగుతూ బెంచ్ పై కూర్చొని ముచ్చటించారు,ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో విద్య వ్యవస్థ బలోపేతం అవుతుంది ,అని పాఠశాలల నూతన భవనాలు,విద్యార్థుల సౌకర్యార్థం ల్యాబ్స్, కిచెన్ షెడ్స్,అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నా మనీ మిగిలిన విద్యుత్ తో పాటు టాయిలెట్ సౌకర్యాలకు రెండు లక్షలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు పాఠశాలలో కావలసిన వసతులు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవారి ఇందిరమ్మ ఇండ్లు విడతల వారిగా ప్రతి పేదవారికి ఇస్తాం,మీ గ్రామంలో కావలసిన సీసీ రోడ్స్,గ్రామ అభివృద్ధి కృషి చేస్తాం అన్నారు,ప్రతి ఒక్కరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి,వారికి కావలసిన అన్ని వసతులు,సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సంధ్యారాణి తాసిల్దార్ సుజాత రెడ్డి గ్రామ సర్పంచ్ పార్వతి రోహిత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం నాయకులు రాజుర సత్యం నిమ్మల రమేష్ అంకం రాజేందర్ జమాల్ కురిసి ,గ్రామస్తులు, విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 3 (ప్రజా జ్యోతి)** కేంద్ర ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇం టెన్సివ్ రివిజన్ – సర్) ప్రక్రియ ను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తిం పు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం రూపొందిం చిన ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం ఓటర్ల వివరాల మ్యాపింగ్ అ త్యంత కీలకమని, ఓటర్ల జా బితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ను పక్కాగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రస్తుత జాబి తాలో ఉన్న ఓటర్లందరూ, గతంలో (1-1-2002 నాటి) 'ఎ స్ ఐఆర్' జాబితాలో ఉన్నతమ వివరాలతో ప్రస్తుత వివరా లను తప్పనిసరిగా సరిపోల్చు కోవాలని సూచించారు. ఒకవే ళ 2002 నాటి ఓటర్ల జాబితా అందుబాటులో లేకుంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఓటర్ల సౌకర్యార్థం ఆ పాత జాబితాను భారత ఎన్నికల సంఘం లేదా సీఈఓ తెలంగాణ అధికారిక వెబ్‌సైట్ల లో తమ వివరాలను సులభంగా వెతుక్కునే సదుపా యాన్ని కల్పించినట్లు వివరించారు. ఎన్నికల సంఘం ప్రక టించిన అధికారిక షెడ్యూల్ వివరాలను వెల్లడిస్తూ.. జూన్ 15 నుండి జూన్ 24, 2026 వ రకు మొదటి విడతగా ఓటర్ల జాబితా తయారీ, సిబ్బందికి శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆ తర్వాత జూన్ 25 నుండి జూలై 24, 2 026 వరకు బూత్ స్థాయి అ ధికారులు ఇంటింటికీ తిరిగి స ర్వే నిర్వహిస్తారని, ఇదే సమ



యంలో (జూలై 24 లోపు) పో లింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. జూలై 31, 2026న ముసాయిదా ఓటర్ల జాబితా ను ప్రచురిస్తామని, దీనిపై అ భ్యంతరాలు, క్లెయిములను తె లియజేయడానికి జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు గడువు ఉంటుందని పేర్కొ న్నారు. వచ్చిన దరఖాస్తులను సెప్టెంబరు 28 లోపు పరిష్క రించి, అక్టోబరు 01, 2026న తుది ఓటర్ల జాబితాను అధి కారికంగా ప్రచురిస్తామని ప్రక టించారు. ఈ ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియను పారదర్శ కంగా విజయవంతం చేసేందు కు రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గుర్తింపు పొం దిన రాజకీయ పార్టీలు తమ తరపున బూత్ స్థాయి ప్రతిని ధులను (ఏజెంట్లను) వెంటనే నియమించుకోవాలని, జూన్ 25 నుండి బీఎల్ఓలు ఇంటిం టికీ తిరిగే సమయంలో ఏజెం ట్లు సహకరించాలని, బూత్ స్థాయి అధికారులు ఇంటికి వ చ్చినప్పుడు వారికి పూర్తి వివ రాలు అందించి ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ ఆర్. ఎస్. చిత్రు, డి ఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్ని కల విభాగం పర్యవేక్షకులు నలంద ప్రియా, మునిసిపల్ వైస్ చైర్మన్ రోహిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీసింగ్‌లో నారి శక్తి డయల్ 100కి సత్వర స్పందన





సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన

రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల నాయకత్వంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న "నారి శక్తి" కార్యక్రమంలో భాగంగా ఈ వారం కూడా మరింత ప్రభావవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీస్ సిబ్బంది తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణ స్పందన అందించి బాధితుల సమస్యలను వేగంగా పరిష్కరించారు. ఇందులో భాగంగా నిర్మల్ పట్టణం లో వచ్చిన డయల్ 100 కి తక్షణ స్పందన అందించి సమస్యను పరిష్కరించారు. వీటితో పాటు గ్రామాల్లోని ప్రజలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు, అంతేకాకుండా ప్రజలకు మద్యం తాగి వాహనాలు నడపడం హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి,



డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ "నారి శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రజలకు వైద్య సేవలు వినియోగించుకోవాలి

20 లక్షలతో నిర్మించిన సబ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్( దస్తూరాబాద్) జూన్ 3 (ప్రజా జ్యోతి )** ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని మారుమూల గ్రామాలకు చేరువ లో మండల కేంద్రం దస్తూరాబాద్ లో 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు .సబ్ సెంటర్ లోని ల్యాబ్ ,పేషంట్స్ గదిని పరిశీలించారు,ప్రజలకు అందుబాటులో ఉండాలని డాక్టర్ సిబ్బంది కి సూచించారు.ప్రజా ప్రభుత్వంలో ఆరోగ్య శాఖ కు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది, గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలకు పక్క భవనాలు నిర్మిస్తున్నాం అన్నారు.ఎమ్మెల్యే ని ఆరోగ్య శాఖ సిబ్బంది,స్థానిక సర్పంచ్ శాలువాతో సన్మానించారు, ప్రత్యేక సబ్ సెంటర్ నిర్మాణానికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా ద్వారా మైనారిటీ కార్పోరేషన్ లబ్ధిదారుల ఎంపిక

మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 3 (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ మున్సిపాలిటీ లోని మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అదిలాబాద్ పట్టణంలో ఈ బైకుల కొరకు దరఖాస్తు చేసు కున్న మైనార్టీ సోదరుల కొరకు బుధ వారం అదిలాబాద్ పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, మున్సిపల్ కమిషనర్, మెప్మా పీ డీ, కౌన్సిలర్ల ముందర లక్కీ డ్రా తీశారు.అదిలాబాద్ పట్ట ణంలోని 49 వార్డులకు కలిపి 747 అప్లికేషన్లు రాగా అందు లో 65 రిజెక్ట్ కావడం జరిగిం దని, దానిలో 682 మందికి మొత్తం 67 నియోజకవర్గం లోనూ పట్టణంలో 27 మంది కి అదిలాబాద్ మున్సిపాలిటీ లో లక్కీ డ్రా తీయడం జరిగిందని, నేడు మున్సిపల్ కార్యా లయంలో లక్కీలో గెలుపొందిన వారి వివరాలు అతికించ డం జరుగుతుందని మున్సిప ల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ తెలిపారు. పారదర్శ కంగా వీడియోగ్రాఫీ మీడియా మిత్రుల సమక్షంలో లక్కీ డ్రా తీయడం జరిగిందని అన్నారు. దీనిలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఎవరైనా తాను ఇప్పిస్తా అని చెప్పి డబ్బులు అడిగినా ఎవ రికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, మైనార్టీ కార్పొరే షన్ ఈ డీ,మున్సిపల్ కౌన్సి లర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కాలువ పూడిక తీత పనులను పరిశీలించిన

ఎ పీ ఓ దివ్య రెడ్డి



**దిలావర్ పూర్ , జూన్ 3 ,( ప్రజాజ్యోతి ).**కలెక్టర్ ఆదేశాల మేరకు కాల్వ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో భాగంగా దిలావర్ పూర్‌లో జరుగుతున్న ఏరువాక కార్యక్రమంలో చెరువు కాలువ పూడిక తీత పనులను మండల ఎపీ ఓ దివ్య రెడ్డి పరిశీలించారు అనంతరంఆమె కూలీలతో మాట్లాడి పనుల వివరాలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఎండ తీవ్రత చాలా ఎక్కువ ఉన్నందుకు కూలీలకు తాగునీరు మరియు నీడ ప్రథమ చికిత్స సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టి ఏ వెంకట్రావు క్షేత్ర సహాయకుడు రవి తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



**దిలావర్ పూర్ , జూన్ 3 ,( ప్రజాజ్యోతి ).**దిలావర్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను అందించడం జరిగింది. కళాశాలలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుందని, కళాశాలలో నాణ్యమైన ఉన్నత ప్రమాణాలతో అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత ఉచిత విద్యను అందించ డానికి కళాశాల సిద్ధంగా ఉందని ఈ అవకాశాన్ని ఉమ్మడి దిలావర్ పూర్ మండలంలోని పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రిన్సిపల్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్ ఏజీఎంసి రామారావు ఇంచార్జ్ లైబ్రేరియన్ విష్ణువర్ధన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా హైదరాబాద్ ప బ్లిక్ స్కూల్ ప్రవేశానికి లక్కీడ్రా పూర్తి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 3 (ప్రజా జ్యోతి)** 2026-27 విద్యా సంవత్సరానికి గానూ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్ లో ఒకటవ తరగతిలో ఒక ఎస్సీ విద్యార్థి ప్రవేశం కొరకు బుధ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రా జర్షి షా సమక్షంలో లక్కీడ్రా నిర్వహించారు. ఈ లక్కీ డ్రా లో ఉట్నూర్ గ్రామానికి చెందిన కుమారి ముంజం శిరసంది త తండ్రి ముంజం వసంత్ రావు ఎంపికయ్యారు. అదనంగా వెయిటింగ్ లిస్ట్ 1, 2 స్థానాల కోసం వరుసగా మాస్టర్ జేరి ఆదర్శ్, కె.విజ్ఞాన్ విహారి లను ఎంపిక చేశారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ ఆర్. ఎస్.చిత్రు, జిల్లా షెడ్యూల్డ్ కు లాల అభివృద్ధి శాఖ అధికారి బి. సునీత కుమారి, విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సైకి లింగ్ ఎంతో దోహదం








అదనపు కలెక్టర్ రాజేశ్వర్,

జిల్లా అటవీ అధికారి ప్రశాం త్ బాజీరావు పాటిల్

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 3 (ప్రజా జ్యోతి)**పర్యావరణ పరి రక్షణ కు సైకి లింగ్ ఎంతో దోహద పడు తుందని ఆదిలాబాద్ అదన పు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీ రావు పాటిల్ అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక' పర్యావరణ వారోత్సవాల ల్లో భాగంగా ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "శూన్య ఇంధనం - గరిష్ట ఆరోగ్యం" అనే నినాదంతో స్థానిక ఇందిరా ప్రి యదర్శిని స్టేడియంలో భారీ సైకిల్ ర్యాలీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జి ల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సైకిల్ ర్యాలీ జిల్లా ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి ప్రారంభమై కలెక్టర్ చౌక్, ఎన్టీ ఆర్ చౌక్, వినాయక్ చౌక్, నేతాజీ చౌక్ మీదుగా అంబేద్క ర్ చౌక్ వరకు సాగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ పెరుగు తున్న కాలుష్యాన్ని అరికట్ట డానికి, ఇంధన పొదుపునకు సైకిల్ తొక్కడం ఎంతో మేలైన మార్గమని వివరించారు. ప ర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రతి ఒ క్కరూ సైకిల్ వాడకాన్ని అల వాటు చేసుకోవాలని, రోజు వారి సైక్లింగ్ అనేది అద్భుత మైన వ్యాయామం గుండె ఆ రోగ్యాన్ని మెరుగుపరచడం లో, ఒత్తిడిని తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుందని వివరించారు. పర్యావరణ వారోత్సవాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ మాట్లాడు తూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కోసం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే రాబోయే జూన్ 7 (ఆదివారం) "5కె ర న్" నిర్వహించనున్నట్లు తెలి పారు. ఈ రన్‌లో గెలుపొందిన విజేతలకు వరుసగా రూ. 50 00, రూ. 3000, రూ. 2000 నగదు బహుమతులు ఉంటా యని, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లని కోరారు. అంతకుముందు ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో మానవ హారం నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై నినా దాలతో అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో డివై ఎస్ ఓ శ్రీనివాస్, ఎఫ్డీఓ అరవింద్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారి అవినాష్, అటవీ శాఖ సిబ్బంది, వివిధ క్రీడాకారులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కడం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన

నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**ఖానాపూర్ జూన్ 3( ప్రజా జ్యోతి)**ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు మొదట ఎమ్మెల్యే కు ఘన స్వాగతం కడెం కాంగ్రెస్ నాయకులు, పలికారు పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అధిష్టానం గుర్తిస్తుందని, సమయం వచ్చినప్పుడు పదవులు తప్పకుండా వరిస్తాయన్నారు .కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు,కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. కొత్త పాత తేడాలేకుండా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని,కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో బలంగా ఉంటేనే నాయకులు,కార్యకర్తలకు తగిన గౌరవం లభి స్తుంది అన్నారు.నూతన మండల టౌన్ అధ్యక్షులు గంగన్న ,వాజిద్ కి శుభాకాంక్షలు తెలిపారు.త్వరలోనే అన్ని మండల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి ప్రణాళిక సిద్ధం చేస్తాం అన్నారు.అన్ని ఫ్రంటల్ ఆర్గనైజేషన్ పదవులు భర్తీ చేస్తం అన్నారు,పార్టీ కార్యకర్తల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం,అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మర్కట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ కాంగ్రెస్ జిల్లా నియోజకవర్గ,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వడకం తగ్గించాలి

**పంచాయతీ కార్యదర్శి రాజాబాపు :-**



**కుంటాల జూన్ 03 (ప్రజాజ్యోతి)** కుంటాల గ్రామంలో వ్యాపర యజమానులు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసోవలని పంచాయతి కార్యదర్శి రాజబాపు అన్నారు, బుధవారం రోజు గ్రామంలో దుకాణదరులకు ఆయన అవగహనా కల్పించరు గ్రామ పంచాయతీ నుండి నోటిసు వచ్చిన వారం రోజుల్లో లైసన్స్ రిన్వల్ చేసుకోవాలని లేదంటే చట్ట పరమైన చర్యలు తీస్కుంటామని, పర్యావరణ పరిరక్షణ దృశ్య గ్రామంలో ప్లస్టిక్ నిషేదించినట్టు, దుకాణాలలో తనిఖీలు చేపట్టిన సమయంలో ప్లాస్టిక్ వాడినట్టు రుజువైతే వెయ్యి రూపాయల వరకు జరిమానా విధిస్తమని ఆయన పేర్కొన్నారు

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవాలలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 3 ,( ప్రజాజ్యోతి ).ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ముఖ్య కూడళ్ళు, వీధుల గుండా ఈ ర్యాలీ సాగింది. పర్యావరణ రక్షణపై అవగాహన కలిగేలా నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్య నియంత్రణకు, భవిష్యత్ తరాల మనుగడకు పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. అడవుల సంరక్షణ, మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని, ఈ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాల ద్వారా పర్యావరణ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ చేరవేయడమే లక్ష్యంగా పర్యావరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ కార్యదర్శిగా గంగాసాగర్



**లక్ష్మణ చాంద, జూన్ 3 (ప్రజా జ్యోతి)** మండలంలోని చామన పల్లి గ్రామ పంచాయతీకి నూతన కార్యదర్శిగా గంగాసాగర్ బుధవారం రోజున పదవి బాధ్యతలు చేపట్టగా ఆయనను గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్,ఉప సర్పంచ్ గంగారెడ్డి, తో పాటు వార్డు సభ్యులు, సుంకరి నారాయణ, గోలి వినోద్, నూకల రమణ,విడి సిసభ్యులుతదితరులు సన్మానించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో 100% ప్రవేశాల లక్ష్యంగా బడిబాట ను విజయవంతం చేయండి



విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా



**బడి బాట ఎన్‌రోల్‌మెంట్ డ్రై వ్, డిజిటల్ విద్యా విధా నంపై జిల్లా కలెక్టర్లతో విద్యా శాఖ ప్రి న్సిపాల్ సెక్రటరీ యోగితారా ణా సమీక్ష**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 3 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో వంద శా తం ప్రవేశాల లక్ష్యంగా 'బడి బాట'ను విజయవంతం చేయాలని విద్యాశాఖ ప్రిన్సిపా ల్ సెక్రటరీ యోగితా రాణా అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్‌లతో కలిసి రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠ శాలలు, విద్యా సంస్థలను బలోపేతం చేయడం, నూతన డిజిటల్ విద్యా విధానాల అమలు పై జిల్లా కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె ఉన్న త స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లా డుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న "ప్రొ ఫెసర్ జయశంకర్ బడి బాట" ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను అన్ని జిల్లాల్లో విజయవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లతో పాటు ప్రభుత్వ జూనియర్, పాలిటెక్నిక్, డిగ్రీ కాలేజీల లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎక్కడా విద్యా సంవత్సరం వృథా కాకుండా, జిల్లాలో సున్నా నమోదు ఉన్న పాఠశాలలను గుర్తించి వాటిని వెంటనే పునఃప్రారంభించాలని, అలాగే కొత్తగా ప్రీ-ప్రైమరీ సెక్షన్ల ఏర్పాటుకు తక్షణ చ ర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ బలోపేతానికి ప్రత్యేక కార్యా చరణ ప్రణాళికను అమలు చేయడంతో పాటు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం న డుస్తున్న భవిత కేంద్రాలను మరింత మెరుగు పరచాల న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలను పెంచేందుకు సరికొత్త సాం కేతికతను జోడించి డిజిటల్ విద్యా విధానాన్ని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, ఏఎక్స్ ఎల్, ఐఐ-పిఐ-జెఎఎం వంటి అంతర్జాతీయ, జాతీయ స్థాయి విద్యా భాగస్వామ్యాల ద్వారా విద్యార్థులకు అత్యు త్తమ డిజిటల్ బోధన అందేలా కలెక్టర్లు పర్య వేక్షించాల న్నారు. పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికే విద్యార్థు లందరికీ పాఠ్యపుస్తకాలు, నో ట్‌బుక్స్ పంపిణీ పూర్తి కావాలని, సెర్ప్ స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫారాల కుట్టుపనిని వేగవంతం చేసి సకాలంలో అందించాలని ఆదేశించారు. బడి బాట కార్యక్ర మ పురోగతి, ప్రభుత్వ ప్రవేశా లపై జిల్లా స్థాయిలో రోజువారీ ప్రగతి సమీక్ష నిర్వహించాలని, లక్ష్యాల సాధనలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, జిల్లా విద్యాశాఖా ధికారి మాధవి, జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాశాఖాధికారి గణేష్ జాదవ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## పుట్టినరోజున రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన తుమ్మగూడ సర్పంచ్



**కేరమెరి, జూన్ 3:** ప్రజా జ్యోతి పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండి, రక్తదానం చేసి ఓ రోగి ప్రాణాన్ని కాపాడేందుకు ముందుకొచ్చిన తుమ్మగూడ సర్పంచ్ కుంరం భీమ్‌రావు ఆదర్శంగా నిలిచారు. అత్యవసరంగా రక్తం అవసరమైన రోగి గురించి సమాచారం అందుకున్న వెంటనే ఆయన కేరమెరి నుంచి ఆదిలాబాద్‌కు వెళ్లి రక్తదానం చేశారు.పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాన్ని ఎంచుకున్న సర్పంచ్ భీమ్‌రావు చర్యను స్థానికులు, మిత్రులు అభినందించారు. రక్తదానం మహాదానం అనే సందేశాన్ని ఆయన ఆచరణలో చూపించారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలతో మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

## నీంగుడ గ్రామంలో తాగునీటి సమస్యకు చెక్

**మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఎండి మునీర్ చొరవతో నూతన బోరుబావి ఏర్పాటు**



**కేరమెరి, జూన్ 3 ప్రజా జ్యోతి** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేరమెరి మండలం అగర్వాడ గ్రామ పంచాయతీ పరిధిలోని నీంగుడ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన బోరుబావిని ఏర్పాటు చేశారు .గ్రామంలో తాగునీటి కొరతపై సమాచారం అందుకున్న ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఎండి మునిర్ అహ్మద్ వెంటనే స్పందించి బోరుబావి ఏర్పాటు చేయించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.నీంగుడ గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించిన ఆత్రం సక్కుకు మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వద్దురే రోజ సోనాజి గారు సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ ఎండి సిరాజ్ గ్రామ పటేల్ నాగేష్ రావు వార్డు సభ్యులు శంకర్ గ్రామస్తులు వసంత్ రావు లక్ష్మణ్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత ఎల్లాపూర్ లో పాఠశాల నూతన భవన నిర్మాణానికి భూమి పూజ,

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




**ఖానాపూర్ జూన్ 3 (ప్రజాజ్యోతి)** ఖానాపూర్ మండలం పాత ఎల్లపూర్ లో నూతన పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పేందుకు, విద్యా వసతులు కల్పించేందుకు సక్రమమైన విద్య బోధించేందుకు అధికారులు,స్థానికులతో కలిసి ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేశారు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేరేలా ప్రోత్సహించాలి అన్నారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ ఖానాపూర్ కౌన్సి లర్లు రాజు రా సత్యం నిమ్మల రమేష్. పిఎసిఎస్ చైర్మన్లు అమంద శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి కాదార్ల గంగా నరసయ్య పక్షపతి గౌడ్,వీరేశం, తూమ్ చరణ్ జమాల్ కురిసి నేరెల్ల సత్యం జన్నారం శంకర్, గోల్కొండ ధర్మరాజు,తాసిల్దార్ సుజాత రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు అసూరిరామాదేవి కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి



**బోథ్,జూన్ 3 (ప్రజా జ్యోతి)** విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని మంద బొగుడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మాదవి నీలాబాయి అనే మహిళా రైతు కు చెందిన పంట పొలంలో మేత మేస్తున్న క్రమంలో ఎద్దు కరెంటు పోలు కు సపోర్టుగా ఉన్న ఎర్తింగ్ తీగకు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి అక్కడికక్కడే ఎద్దు మృతి చెందినట్లుగా పేర్కొన్నారు. దీంతో బాధిత కుటుంబం తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇకనైనా ఇటువంటివి జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా రవాణా అధికారిగా కిషోర్ బాబు



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 3 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా రవాణా అధికారిగా బి. కిషోర్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్ట రేట్ కార్యాలయంలో జిల్లా క లెక్టర్ రాజర్షిషాను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొ క్క ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధి కారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోట (కే) లో సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు



**సోనాల, జూన్ 03 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలోని కోటకే గ్రామంలో ఇందిరమ్మ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన సోనాల మండల ఎంపీడీవో నరేందర్ లబ్ధిదారులైన సంగీత, వందన, అనసూయ ల నూతన గృహాలను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్య దర్శి లోలపు పోశెట్టి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, అలాగే అర్హులైన ప్రతి ఒక్క రికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ పూజా సంగ్రామ్ నాయకులు సోమన్న, భోజన్న ,బీమ్ రావు,సుదర్శన్, బాలాజీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి



**లక్ష్మణ చాంద, జూన్ 3 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన కొనసాగుతుంద నీ నాణ్యమైన విద్య అందుతుందని గ్రామ సర్పంచ్ గిరిజ రవి అన్నారు. బుధవారం రోజున తిర్పల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, బడిబాట కార్యక్రమా న్ని నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు కలిసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంప కుండ గ్రామంలోనీ ప్రభు త్వ పాఠశాలకు తమ పిల్లలను పంపుతామని తీర్మానించు కొని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ప్రవీణ్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, బడి పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోనాల లో అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ




**సోనాల, జూన్ 03( ప్రజాజ్యోతి ):** సోనాల మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పర్యావరణ సమతుల్యతను కాపాడటం, గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశమని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సోనాల సర్పంచ్ బంధుజ సుధీర్ రెడ్డి మరియు అటవీశాఖ అధికారులు వసంత్, వివేక్ రెడ్డి, రాధేశాం, రాజేశ్వరి, తిరుపతి పాల్గొన్నారు.

## తిర్పల్లి లో వరి కొనుగోళ్ళు పూర్తి



**లక్ష్మణ చాంద, జూన్ 3 (ప్రజా జ్యోతి)**మండలం లోని తిర్పెల్లి గ్రామంలో బుధవారం రోజు వరకు డీసీఎంఎస్ ద్వారా వరి ధాన్యం కొను గోళ్లను పూర్తి చేసి బుధవారం రోజున ధాన్యాన్ని లారీలలో రైస్ మిల్లులకు తరలిస్తున్నామని గ్రామ సర్పంచ్ గిరిజ రవి అన్నారు. మొత్తం 24 లారీలు, 42 ట్రాక్టర్ల లో 21,800 బస్తాలు, 185 మంది రైతుల దగ్గర వరి ధాన్యాన్ని కొనుగోళ్ళు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి నిర్వాహకులు, గ్రామస్తులు రైతులు ఉన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్,కౌన్సిలర్ ను సన్మానించిన పద్మశాలి సంఘం



**ఖానాపూర్ జూన్ 3( ప్రజా జ్యోతి )**ఖానాపూర్ పట్టణంలోని పద్మశాలి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఖానాపూర్ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన అంకం మౌనిక 8వ వార్డు సభ్యులుగా బొప్పారపు సత్యవతి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులుగా పద్మశాలి సంఘం భవనంలో బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు తోపాటు కార్యవర్గ సభ్యులు తదితర కుల సంఘ వ్యక్తులు పాల్గొన్నారు

## సన్మానం




**బోథ్,జూన్ 3 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న సబ్బని గోపి విద్యుత్ శాఖ సీఎం డి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ లైన్మెన్ గా అవార్డుని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు బుధవారం సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కరెంటు సమస్యల పరిష్కారనికి తన వంతుగా చొరవ చూపడంలో ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాది పంద్రం శంకర్ సర్పంచ్ సంఘం అధ్యక్షులు స్వామి మాజీ అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి బోథ్ పట్టణ అధ్యక్షులు ప్రశాంత్ ఇస్తేకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో 100% సీట్లు భర్తీ చేయాలి

**ప్రవేశాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి:**

**విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా**

**ఉపాధి అవకాశాలున్న కోర్సులను ప్రారంభించాం**




**ఆసిఫాబాద్ జూన్ 3 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల్లో 100 శాతం సీట్లు భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉపాధి అవకాశా లు ఉన్న కోర్సులను ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల బలోపేతం కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని, ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థుల సంఖ్య 100 శాతం ఉండేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యాధికారులతో సమీక్షలు, బడిబాట కార్యక్రమాల ద్వారా విద్యార్థుల నమోదు పెంచుతున్నామని వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ, మాధ్యమిక విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ 37 ద్విచక్ర వాహనాలు, 6 ఆ టోలు, 54 మద్యం బాటిల్స్ స్వాధీనం**

**లభ్యమైన 6 నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, ఇద్దరు మైనర్ డ్రైవింగ్**

**గంజాయి, ఉద్యోగ మోసాలు, అరైవ్ అలైవ్, సైబర్ క్రైమ్, డ్రగ్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లపై అవగాహన**

**సిసిటీవీ కెమెరాల ఆవశ్యక తపై వివరణ స్థానిక ఇందిరమ్మ కాలనీలో క మ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్ర మం**

**పోలీసు జాగిలం రూమాతో గంజాయి తనిఖీలు**





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 3 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ స్పష్టం చేశారు.బుధవారం సాయంత్రం స్థానిక ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్ర మంలో 80 మంది పోలీస్ సిబ్బంది సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొని ప్ర జలకు పలు సూచనలు చేశారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో సరైన ధ్రువప త్రాలు లేని 37 ద్విచక్ర వాహ నాలు 6 ఆటోలు లభ్యమైన ట్లు అందులో ఆరు వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా ఉన్నట్లు తెలిపారు. ఇద్దరు మైనర్ వ్యక్తులు వాహనాలు నడపగా పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కువమంది ప్రజలు వాహన నియమ నిబంధనలు పాటించకుండా రోడ్లపై తిరుగుతున్నట్లు గమనించడం జరిగిందని ప్రమాదాలను అరికట్టడానికి అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో హెల్మెట్ యొక్క ఆవశ్యకతను మరియు రోడ్డుపై ట్రిపుల్ రై డింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ ప్రయాణం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా ఉండా లని సూచించారు. గంజాయి జీవితాలను నాశనం చేస్తుందని, గంజాయి దేశ భవిష్యత్తు నిర్ణయించే యువత భవితవ్యం అగమ్య గోచరంలో ఉంటుందని గంజాయి బారిన పడవద్దని సూచించారు. సై బర్ క్రైమ్ రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ము ఖ్యంగా నిరుద్యోగులను మో సం చేసే ప్రయత్నాలు జరుగు తాయని వాటి వల్ల జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సీసీ టీవీ కెమెరాలను ఆవశ్యకత వివ రించి నియంత్రణలో సిసి టివి కెమెరాలు కీలకపాత్ర పో షిస్తాయని సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సీఐలు కె నాగరాజు, రహీం పాషా, కె ఫణిధర్, ఎస్సైలు వి విష్ణువర్ధన్, దేవేం దర్, పోలీసు జాగిలం రోమా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు వర్షసూచన

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈరోజు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ వర్షాల ప్రభావం ఉండనుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండతో కలిపి మొత్తం 18 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు 'ఆరెంజ్' అలర్ట్ ప్రకటించారు.ఈ భారీ వర్షాలతో పాటు బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులు సంభవించే ప్రమాదం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మరోవైపు, దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు రేపటిలోగా కేరళ, తమిళనాడు తీరాలను తాకనున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న రాత్రి నుంచే పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాత్రంతా ఎడతెరిపి లేకుండా వాన కురిసింది. రాబోయే రెండు రోజులు మరిన్ని భారీ వర్షాల సూచన ఉన్నందున, ముఖ్యంగా రైతులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

**హైదరాబాద్ :** తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు.సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు జీసీసీ హైదరాబాద్ కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ కూడా పాల్గొన్నారు.భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

## టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతించిన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు

**హైదరాబాద్ :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తాజా చిత్రం 'పెద్ది' ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతించిన సంగతి తెలిసిందే. ఈ ఇరు రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలకు రాంచరణ్ ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు: "తెలుగు సినిమా పరిశ్రమకు నిరంతరం మద్దతు, ప్రోత్సాహం అందిస్తున్న గౌరవనీయులైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని రామ్ చరణ్ పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు: "తెలుగు చిత్ర